# మేడ్చల్ పారిశ్రామిక వాడలో తప్పిన ప్రమాదం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ పట్టణంలోని పారిశ్రామిక వాడలో మంగళవారం పెను ప్రమాదం తప్పింది. మేడ్చల్ పారిశ్రామిక వాడలో గల ఎస్ఆర్వైచ్ రబ్బర్ కంపెనీలో వాటర్ పైపు తయారీలో భారీ పేలుడు సంభవించింది. పైప్ తయారు చేసే సమయంలో వాళ్కునైజీ లో సేఫ్టీ వాల్ పని చేయకపోవడంతో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. దీంతో కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు భయాందోళనికి గురై పరుగులు తీసారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
గౌడవెల్లిలో మంగళవారం ఎఈ కమలాకర్, మాజీ సర్పంచ్ సురేంద్ర, మండల అధ్యక్షుడు రమణారెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా కృషి చేస్తున్నామని సురేంద్ర తెలిపారు. సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట, డబ్బా, వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దండి, కొజన్ కొత్తూర్, ములరాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, యమపూర్, తిమ్మాపూర్, గోధుర్, ఇబ్రహీంపట్నం గ్రామాలలో రూ 4204, 872 విలువ గల 42 కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ఆయా గ్రామాల్లో పంపిణీ చేశారు.
వారి వెంట ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యేని సన్మానించిన నాయకులు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతరాజు శివరాజం, సున్నం సత్యం, నేమురి సత్యనారాయణ, అసతి పెద్ద రాజం, సున్నం రమేష్, మాలేపు లక్ష్మణ్, దాసరి రంజిత్, అల్లెపు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు: ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
మెదక్ జిల్లా చిలప్ చేడ్ మండలం (నర్సాపూర్) జులై 29.మంగళవారం : ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు,మంగళవారంచిలప్ చేడ్ రైతు వేదిక లో ఏర్పాటుచేసిన రేషన్ కార్డులపంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితారెడ్డి పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి 98 తొంభై ఎనిమిది మందికి నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులతో పేద ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం పొందే అవకాశం ఉందని అన్నారు,

# మెట్ పల్లి అయ్యప్ప అలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్‌పల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు 18, 51, 108 ప్రదక్షిణలు చేశారు. అర్చకులు అశోక్ శర్మ, శుక్ల సాగర్ శర్మ నేతృత్వంలో పంచామృత అభిషేకం, అష్టోతర పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం పంపిణీ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అయిలాపూర్ లో నాగదేవతని పూజించిన మహిళలు

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**



నాగులచవితి పండుగ సందర్భంగా అయిలాపూర్ గ్రామంలో మంగళవారం మహిళలు శివాలయం, హనుమాన్, నాగులమ్మ, ఎల్లమ్మ దేవస్థానాల్లో పూజలు నిర్వహించారు. పుట్టలను పూలతో అలంకరించి, పాలు పోసి, జొన్న ప్యాలాలు, శెనిగెలు నైవేద్యంగా సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి నాగదేవతకు మొక్కులు చెల్లించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కోరుట్ల ఎమ్మెల్యే నాగ పూజలు



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**
జగిత్యాల జిల్లా కోరుట్లలోని మహాదేవ స్వామి వారి ఆలయంలో నాగుల పంచమి సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో నాగేంద్రునికి పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మహిళలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. పుట్ట వద్ద ఉన్న మహిళలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండా, ఫకీర్ కోండాపుర్, యామపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, అమ్మకపెట్, ఎర్రాపుర్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు పాము పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమలో చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట (ఏపీ) కరపత్రం ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న “” బాబు షూరిటీ మోసం గ్యారంటీ “” కార్యక్రమం మంగళవారం కొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట మండలంలో మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయనతో పాటు కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు సిరిపురపు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ ,జడ్పీటీసీ, ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు , చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

# నాగేంద్ర స్వామి కి ప్రత్యేక పూజలు




**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూలై 29**
నాగుల పంచమి సందర్బంగా హుజురాబాద్ పట్టణం కొత్తపల్లి శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పొనగంటి మల్లయ్య అనంతరం ఆ స్వామి దయతో పాడి పంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# 3.50 మూడు కోట్ల యాబై లక్షల వ్యయంతో హాస్టల్ భవన భూమిపూజ



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.**



మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామంలో పీ.ఎం. జన్మన్ సహాయక సంఘంనుండి ?3.50 మూడుకోట్ల యాభైలక్షల వ్యయం కేంద్రనిధులతో ఎస్.టీ.ట్రైబెల్ వెల్ఫేర్ హెస్టల్ భవనం మంజూరుకావడం జరిగింది, మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి భూమి పూజలోపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సేనాపతి ,మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, తాల్ల ఆనంద్ కుమార్,పార్టీ మండల అధ్యక్షులు భోగ శేఖర్,రఘుపతి రెడ్డి,సురేందర్ రెడ్డి ముకుంద రెడ్డి,కుమార్,కిష్టయ్య,మేఘమాల,నర్సింలు, గోవర్ధన్,రవి కుమార్,జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బిక్కునాయక్, సుదీప్ ,నర్సాపూర్ పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, ప్రసాద్ షేక్ హుస్సేన్, మొహమ్మద్ ,వినయ్ ,రాకేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

# అనుదీప్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ

**- ఉచిత అన్నదానంతో మానవత్వం చాటిన లైన్స్ క్లబ్**




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 29:**
తమను విడిచి వెళ్లిన కుమారుడు అనుదీప్ జ్ఞాపకార్థంగా.. ఆయన తల్లిదండ్రులు శశికళ, రత్నశేఖర రావు ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతి గాంధీ ఫౌండేషన్, అనుదీప్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు తోడుగా నిలిచే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరం అన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ఆధ్వర్యంలో స్థానిక జిఎం కాలనీలో నిరుపేదలకు నిరాశ్రయులకు ఉచిత అన్నదానం చేపట్టారు. పలువురు స్థానికులు, దాతలు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని మానవత్వాన్ని చాటారు.కాగా విద్య, సేవా కార్యక్రమాలను ఒకే వేదికపై నిర్వహించి, అనుదీప్ స్మృతిని సార్థకతరంగా మార్చారు. ఈ వేళ అందరికి స్ఫూర్తిగా నిలిచేలా ఈ కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

# సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి..

**- సీఐటీయూ ఆధ్వర్యంలో - జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన**

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు, క్షతగాత్రులకు 50 లక్షలు నష్టపరిహారం ఒకే విడతలో ఇవ్వాలని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతో 54 మంది కార్మికుల మృతి చెందుతే యాజమాన్యం మీద చర్యలు తీసుకునే దమ్ము ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు.ఘటన జరిగి నెల రోజులు కావస్తున్న పరిహారం చెల్లింపుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. సిగాచి యాజమాన్యంను ఎందుకు అరెస్ట్ చేయట్లేదు అన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.”

